RNI No: APTEL /25/A2860


# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 65 | పేజీలు : 4 | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## పసిఫిక్ సముద్రంలో ఈక్వెడార్ నౌకలను ముంచేసిన అమెరికా

- డ్రగ్స్ స్మగ్లర్లకు ఫ్యూయల్ స్టేషన్లుగా వాడుతున్నారని ఆరోపణ
- నౌకల్లోని సిబ్బంది సురక్షితంగా ఈక్వెడార్ అధికారులకు అప్పగింత
- 'లాస్ చోనెరోస్' ఉగ్రసంస్థతో సంబంధాలపై అమెరికా దర్యాప్తు




# జనాల్లోకి జై కొట్టు నినాదం

**రానున్న ఏ ఎన్నికల్లోనైనా యువత ఓటర్లను ఆకట్టుకోవాలన్న లక్ష్యంగా జనసేన**

**దేశ వ్యాప్తంగా జెన్ జీ ఫీవర్ అన్ని రాజకీయ పార్టీలను పట్టిపీడిస్తుంది**

జైకొట్టు నినాదంతో... జనసేన పార్టీ యువతను, ముఖ్యంగా 'జెన్-జీ' ని ఆకట్టుకోవడానికి ప్రత్యేక వ్యూహాలతో ముందుకు వెళ్తోంది.

యువత అండగా నిలిస్తే విజయం నల్లేరు మీద నడకేనని భావిస్తున్నారు

ఇలాగే తన వైఖరిని కొనసాగిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నూ జనసేనకు కూటమిలో పొత్తులో భాగంగా అత్యధిక స్థానాలను పొందవచ్చు.

**విజయవాడ**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ యువ ఓటర్లపై కన్నేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు.. రానున్న ఏ ఎన్నికల్లోనైనా యువత ఓటర్లను ఆకట్టుకోవాలన్న లక్ష్యంగా జనసేన పనిని ప్రారంభించింది. ఇందులో భాగంగా జనసేన యువజన విభాగాన్ని ఆర్భాటంగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు నాడు ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా జెన్ జీ ఫీవర్ అన్ని రాజకీయ పార్టీలను పట్టిపీడిస్తుంది. అందులో భాగంగా జనసేన కూడా యువత ఓట్ల కోసం వేట ప్రారంభించింది. పవన్ కల్యాణ్ పై గత రెండేళ్ల నుంచి ఎలాంటి అవినీతి ముద్ర పడలేదు. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను - మిగతా3లో



## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా
- తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య

**హైదరాబాద్**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే - మిగతా3లో

## హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..

- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరమని పిలుపు
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు





## ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలు..

- విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం
- జకార్తాను కమ్మేసిన బూడిద మేఘాలు
- 300కు పైగా విమాన సర్వీసులు రద్దు
- వేలాది అడుగుల ఎత్తుకు ఎగిసిపడుతున్న బూడిద, ధూళి

# త్వరలో పాదయాత్ర చేస్తా

- అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి
- స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి
- ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం
- ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది.
- త్వరలో లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలు ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దాం



**ఎర్రవల్లి**

కాంగ్రెస్ 1,000 రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ మాట్లాడి, పార??టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన అని చెప్పారు. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైపోయిందని, అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని చెప్పారు.

"త్వరలో పాదయాత్ర చేస్తాను. నేను అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో మాట??లాడాలి. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి. ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆ విషయం అసెంబ్లీలో చెప్పే బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యే లుగా తీసుకోవాలి. ఉభయ సభలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. పాలన చేతగాక బూతులు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు.

## ఏపీలోని ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



- ఏపీలో రాబోయే 3 గంటల్లో ఈ జిల్లాల్లో పిడుగులతో భారీవర్షాలు
- మరో 3 గంటల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాల హెచ్చరిక
- గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు
- ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన

ఆదివారం 6 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# శిలాఫలకాలపై చీకటి కుట్ర..!!

.... మంత్రి సవితమ్మ శిలాఫలకాల ధ్వంసం.

.... ధ్వంసం వెనక ఉన్న అదృశ్య శక్తులెవరు.

..... స్థానిక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ధ్వంస రాజకీయం సరైనదేనా.

.... ఎముకల గుట్టపల్లి క్రాస్ వద్ద శిలాఫలకం పూర్తిగా ధ్వంసం.

....ఎర్రయ్య గారి పల్లి వద్ద మంత్రి సవితమ్మ ఫోటోతో పాటు ... మోడీ చంద్రబాబు పవన్ ఫోటోలు సైతం ధ్వంసం.






**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.**

కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేస్తున్నామంటూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు నిధుల కేటాయింపు ను కనపరిచే విధంగా శిలాఫలకాలు ఏర్పాటు చేసి అధికారికంగా ప్రారంభించే ఆనవాయితీ కొనసాగుతోంది. అయితే శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎముకల గుట్టపల్లి క్రాస్ వద్ద ఇటీవల మంత్రి సవితమ్మ లో చేతుల మీదుగా ప్రారంభించిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేసిన సంఘటన వెలుగు చూసింది. అయితే శిలాఫలకాన్ని ఒక వైపుకు దొబ్బేసిన తర్వాత పడిపోయిన శిలాఫలకాన్ని బండరాల్ల తో ధ్వంసం చేసినట్లుగా అక్కడ ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. ఇటీవల గోరంట్ల కదిరి రోడ్డు నుంచి అటవీ ప్రాంతమైన కొలిమి పల్లి వరకు దాదాపు 12 కిలోమీటర్ల మేర రూ, 4.47 కోట్ల ఖర్చుతో తారు రోడ్డు పనుల ప్రారంభానికి - మిగతా3లో

# నాన్న... నీ జ్ఞాపకాలను మరువలేను..!!

.... మా నాన్న ఆశయాలే నాకు స్ఫూర్తి.

.....తాడేపల్లిలో ఘనంగా ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి వేడుకలు

.....తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన... మంత్రి సవిత

.....పెనుకొండలో ఘన నివాళులు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పండ్ల పంపిణీ



**పుట్టపర్తి డెస్క్ సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.**





మాజీ మంత్రి, స్వర్గీయ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి వేడుకలను తాడేపల్లిలోని తన కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన తండ్రి ఎస్. రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన తండ్రి చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రజలకు అండగా నిలవాలని, కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలని తన తండ్రి తనకు నేర్పించారని చెప్పారు.తన తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. ఎస్. రామచంద్రారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.

**పెనుకొండలో ఘన నివాళులు**

ఎస్. రామచంద్రారెడ్డి 83వ జయంతి సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని రాంపురం వద్ద ఉన్న ఎస్. రామచంద్రారెడ్డి ఘాట్ వద్ద టీడీపీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రజాసేవలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎస్. రామచంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# గిరిజన సమస్యలపై... తండా లకు చైర్మన్ రాక..!!

.......8వ తేదీన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి . ....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి , సెప్టెంబర్ 06 సీమ వార్త సాయంత్రం.**





ఈనెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి శ్రీ సత్య సాయి జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ తో పాటు 5 మంది సభ్యులు జిల్లాకు వస్తున్నారన్నారు.ఛైర్మన్ తో పాటు సభ్యులు పి.వెంకటప్ప, జి.సునీత, కె.లక్ష్మీ, కె.సాయిరాం, కె.మల్లేశ్వరరావు జిల్లాకు వస్తున్నారని తెలిపారు. ఈనెల 7వ తేదీన రాత్రి షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్, సభ్యులు కదిరిలోని ఆర్అండబి గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి బస చేస్తారు.

**పర్యటన వివరాలు...**

నల్లచెరువు మండలంలోని బలేపల్లి తండా, ముదిగుబ్బ మండలంలోని సానేవారిపల్లి ఎస్టీ కాలనీ మరియు గరుగు తండాలను సందర్శించి గిరిజనుల సమస్యలను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 12:00 గంటలకు కదిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో గిరిజన నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ఉద్యోగుల సంఘాల నాయకులు మరియు ప్రజలతో సమావేశమై అర్జీలను స్వీకరిస్తారు.గిరిజన ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేయాలని కోరడమైనది

# "పల్లె" ఇంట... పల్లె కిషోర్ "పల్లె" దీవెనలు..!!

.....మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ఘనంగా పల్లె కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

....కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మామ కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి దంపతులు

**అనంతపురం: సెప్టెంబర్ 06 సీమ వార్త సాయంత్రం.**







పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పల్లె కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, వారి కుమారుడు పల్లె వియాన్, కుమార్తె వన్స్, మామ కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, అత్త సౌభాగ్యరాణి తదితర కుటుంబ సభ్యులు పల్లె కిషోర్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పల్లె కిషోర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.అదేవిధంగా పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఏవో అనురాగ్, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు ,మన్మధేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఏ పీఆర్వో సంతోష్ రెడ్డి ,బాలాజీ డిగ్రీ కళాశాల ఏవో వెంకటరమణ , లోకేష్ , వసుంధర ఉద్యోగులు, సిబ్బంది, నియోజకవర్గ నాయకులు సామకోటి ఆదినారాయణ,రాజా ,వెంకటేష్ ,నాయుడు ,టీడీపీ నాయకులు ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పల్లె కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## "కోడ్" కూయక ముందే....

# వేడెక్కుతున్న తా"డి"పత్రి పాలిటిక్స్..!!

మున్సిపల్ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పోటీ - పెద్దారెడ్డి సవాల్

చెరో 10 కోట్లు కట్టి నిజాయితీగా పోటీ చేద్దాం - జేసీ కౌంటర్

పెద్దారెడ్డి సవాల్ - జేసీ ప్రతి సవాల్ తో హోరెత్తుతున్న మాటల యుద్ధం

**తాడిపత్రి, సెప్టెంబర్ 6 - సీమ వార్త సాయంత్రం:**






తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదు, కోడ్ కూడా కూయలేదు. అప్పుడే ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం పతాకస్థాయికి చేరింది. తాడిపత్రి రాజకీయం ఫుల్ హీట్ మీదుంది.

**పెద్దారెడ్డి సవాల్...**

అనంతపురం వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రతి చిన్నా, పెద్దా ఎన్నికల్లోనూ తాను పోటీ చేసి తీరుతానని శపథం చేశారు. ముఖ్యంగా తాడిపత్రి మున్సిపాలిటీలోని 48 వార్డుల్లోనూ తన బలాన్ని నిరూపించుకుంటానన్నారు. మున్సిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే ప్రజలు ఎవరి వెంట ఉన్నారో స్పష్టమవుతుందన్నారు. డబ్బులు పంచడం, దౌర్జన్యం చేయడం, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో గెలవాలనే దురుద్దేశాలు ఉంటే విడనాడాలని జేసీ వర్గానికి హితవు పలికారు. కాలం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదని, దమ్ముంటే జేసీ ప్రభాకర్ రెడ్డి తన సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.

**జేసీ ప్రభాకర్ రెడ్డి కౌంటర్..**

పెద్దారెడ్డి సవాల్ పై తాడిపత్రిలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. పెద్దారెడ్డి సవాల్ ను తాను స్వీకరిస్తున్నానని, తాను కూడా ఓ సవాల్ విసురుతున్నానని ప్రకటించారు. ఆ సవాల్ లో రెండు కీలక అంశాలు ఉన్నాయి 1. రూ.10 కోట్ల డిపాజిట్ సవాల్ : మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, నిజాయితీగా పోటీ చేద్దాం. దీనికి నిదర్శనంగా ఇద్దరం చెరో రూ.10 కోట్లు ఉడకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి వద్ద డిపాజిట్ చేద్దాం. ఒక్కో వార్డులో కనీసం 1080 మంది ఓటర్లు ఉన్నారని, ఒక్కో ఓటుకు రూ.2 వేలు చొప్పున పంచితేనే కోట్ల రూపాయలు అవుతుందని లెక్కలతో సహా వివరించారు. 10 రోజుల్లో తన సవాల్ పై సమాధానం చెప్పాలని డెడ్ లైన్ విధించారు. 2. బి యస్-3 లేఖల అస్త్రం : బియస్ -3 వాహనాల వ్యవహారంలో తనను జైలుకు పంపాలని అనంతపురం పోలీసులకు, హైదరాబాద్, కర్ణాటక హోంమంత్రులకు, ముఖ్యమంత్రులకు లేఖలు రాయలేదా అని పెద్దారెడ్డిని నిలదీశారు. గతంలో యల్లనూరు మండల ప్రజలు తన కోసం వచ్చేవారని, ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. బుక్కాపురంలో తనకు ఆదరణ ఎక్కువని చెప్పుకుంటున్న పెద్దారెడ్డి కుమారుడు సాయిప్రతాప్ రెడ్డి ఇప్పుడు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు నమస్కారం చేయడమే ప్రజల్లో వచ్చిన మార్పుకు నిదర్శనమని అన్నారు.

**ఎన్నికల వేళ ఆసక్తికరంగా...**

మొత్తానికి తాడిపత్రిలో 48 వార్డుల మున్సిపల్ పోరుకు ముందే ఇద్దరు ఉద్ధండుల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లతో రాజకీయ వేడి రాజుకుంది. ఈ మాటల యుద్ధం ఎక్కడికి దారి తీస్తుందో, ప్రజలు ఎవరి సవాల్ ను స్వీకరిస్తారో వేచి చూడాలి.

సీమ వార్త సాయంకాలం
ఆదివారం
6 సెప్టెంబర్ 2026

# అనంతలో...ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్.





.....సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం....ఐపీఎల్ తరహాలో కలర్ డ్రెస్సులతో క్రికెట్ టోర్నీ.

....ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం....ఈనెల 13 లోపు ఎంట్రీలు ఇవ్వాలి....మచ్చా రామలింగారెడ్డి

....అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్

**అనంతపురం సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానం నందు సెప్టెంబర్19 నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మచ్చా రామలింగారెడ్డి తో పాటు ఉపాధ్యక్షుడు శ్రీధర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే విజయరాజు సభ్యుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు
ఐపీఎల్ తరహాలో ఉద్యోగస్తులకు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ అనంతపురం పేరుతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాలలో గల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చు. పాల్గొనే ఉద్యోగస్తులకు కలర్ టీ షర్ట్ లు అందజేయడం జరుగుతుందని,మచ్చ రామలింగారెడ్డి తెలిపారు.
ప్రతి డిపార్ట్మెంట్ ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని ఆ డిపార్ట్మెంట్ హెడ్ తో సంతకాలతో ఎంట్రీ ఫార్మ్ పంపించాలని తెలిపారు.
ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు ఈనెల సెప్టెంబర్ 13 లోపు ఉద్యోగస్తులు ఎంట్రీలు ఇవ్వాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు. ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ లో లిటీచర్లు రెవెన్యూ, పంచాయతీరాజ్, జ్యుడీషియల్,అన్ని శాఖల వారు పాల్గొని విజయవంతం చేయాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు. ఈనెల 13వ తారీకు లోపు అనంతపురం నగరంలోని కమలానగర్ లో గల అంకుశం పత్రిక కార్యాలయం నందు,సప్తగిరి సర్కిల్లో అందజేయాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు.

# ప్రకృతి ఒడిలో రాజయోగి






....పవిత్రమైన ఋషికేష్....రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు.

**పుట్టపర్తి డెస్క్ (?ఋషికేష్:) సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** హిమాలయాల ఒడిలో, పవిత్ర గంగా నదీ తీరాన వెలసిన ఋషికేష్ ఎంతో పవిత్రమైన, ఆధ్యాత్మిక శోభతో విలసిల్లే అద్భుత క్షేత్రమని ప్రముఖ పర్యావరణవేత్త, రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు కొనియాడారు. ఇటీవల ఈ పవిత్ర ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, ఇక్కడి ప్రకృతి విశిష్టతను మరియు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు.
?ఋషికేష్ ప్రకృతి సౌందర్యాన్ని ఉద్దేశించి ఆయన ప్రధానంగా పేర్కొన్న ముఖ్యాంశాలు:
?స్వచ్ఛమైన వాతావరణం: పచ్చని హిమాలయ పర్వత శ్రేణులు, గలగల పారే పవిత్ర గంగా నది ఇక్కడి గాలిలో ఒక రకమైన దైవిక ప్రశాంతతను, స్వచ్ఛతను నింపుతాయి.
?ఆధ్యాత్మిక వృక్ష సంపద: ఇక్కడ విస్తరించి ఉన్న వృక్షాలు, మూలికలు వాతావరణాన్ని పరిశుద్ధం చేయడమే కాకుండా, మానసిక ఒత్తిడిని తొలగించి అంతర్ముఖ ధ్యానానికి అనుకూలమైన శక్తిని అందిస్తాయి.
?జల సమృద్ధి – జైవిక వైవిధ్యం: సదా నిర్మలంగా ప్రవహించే గంగా నది జీవవైవిధ్యానికి నిలయంగా నిలుస్తూ, ప్రకృతి ప్రేమికులకు మరియు యోగాభ్యాసకులకు ఎనలేని



సంతోషాన్ని కలిగిస్తుంది.
?ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ – –– "ఋషికేష్ కేవలం ఒక పర్యాటక ప్రాంతం మాత్రమే కాదు; మనస్సును, శరీరాన్ని పునరుజ్జీవింపజేసే ప్రకృతి



ప్రసాదించిన పరమ పవిత్రమైన చికిత్సాలయం. ఇటువంటి పవిత్ర పర్యావరణాన్ని, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని రాజయోగి భాస్కర్ నాయుడు పిలుపునిచ్చారు.

# కంటి దాన ప్రాముఖ్యతపై... ప్రజలు అవగాహన పెంచుదాం.

పురం లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సమావేశం.

పాల్గొన్న జిల్లా చైర్మన్, జిఎం సురేష్.

**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సమావేశం హిందూపురంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం, జీవిత సభ్యత్వాలను పెంచడం, మండల స్థాయి శాఖలను బలోపేతం చేయడం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి దానం ప్రాముఖ్యతపై జయంతి సభ్యులకు అవగాహన కల్పించారు. కంటి దానం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రజల్లో కంటి దానంపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. డా. శ్రీక్రాంతి కి ఘన సన్మానంఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ –– శ్రీ సత్యసాయి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. వెంకటరమణ సతీమణి డా. శ్రీక్రాంతి శ్రీ సత్యసాయి జిల్లాకు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అఫ్ హాస్పిటల్ సర్వీసెస్ గా నియమితులైన సందర్భంగా, జిల్లా రెడ్ క్రాస్ శాఖ తరఫున శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులందరూ డా. శ్రీక్రాంతి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆమె విజయవంతమైన సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేయాలని, మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించడంతో పాటు మరెన్నో ఉన్నత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.




నిరంతర మానవతా సేవలకు రెడ్ క్రాస్ అంకితం
ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా జీఎం సురేష్ మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి సభ్యులందరూ సమష్టిగా సహకరించాలని, సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న కొత్తవారు కూడా రెడ్ క్రాస్‌లో సభ్యులుగా చేరి మానవతా సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
జిల్లా కార్యదర్శి జి.వి. విశ్వనాథ్ గారు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవలను జిల్లాలోని ప్రతి మండలం స్థాయికి విస్తరించే విధంగా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వి. విశ్వనాథ్ గారు, కోశాధికారి కుమార్ రెడ్డి గారు, మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. వెంకటరమణ గారు, జి. సాల్మన్ రాజు గారు, జగదీశ్వర్ గారు, పి. మల్లికార్జున గారు, రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.
"మానవతే మా లక్ష్యం –– సేవే మా సంకల్పం" అనే ఆశయంతో శ్రీ సత్యసాయి జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో సభ్యులు సంకల్పించారు.

## శిలాఫలకాలపై చీకటి కుట్ర..!!

-మొదటిపేజీ తరువాయి

మంత్రి భూమి పూజలు చేసి శిలాఫలకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోడ్డు పనులు పూర్తికాకమునుపే మంత్రి అధికారికంగా ప్రారంభించిన శిలాఫలకం ధ్వంసం వెనుక రాజకీయ కుట్రలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ జరపల్సి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

**ఎర్రయ్య గారి పల్లి వద్ద...**

మండలంలోని కోట కమ్మవారి పల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రయ్య గారి పల్లి గ్రామం వద్ద నుంచి మేరెడ్డి పల్లి వరకు మొదటిసారిగా రూ కోటి 14 లక్షల ఖర్చుతో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి మంత్రి సవితమ్మ చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి రోడ్డు ను ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో ఇటీవల అక్కడ అధికారికంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం లోని మంత్రి సవితమ్మ ఫోటోతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను సైతం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అభివృద్ధిని చూసి ఓర్వలేని వ్యక్తులే ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడి ఉంటారని పలువురు అనుమానిస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంఘటనలు ఎలా దారితీస్తాయోనని ఇలాంటి సంఘటనలు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కూటమినేతలు అభిప్రాయపడుతున్నారు.

## అనంత అర్బన్ బ్యాంక్ లో.....110వ మహాజన సభ.

**....బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం..... చైర్మన్ డా॥ జె.ఎల్. మురలీధర్**



**అనంతపురం సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** అనంతపురం అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ డా॥ జె.ఎల్. మురలీధర్ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ బ్యాంక్ 110 సంవత్సరాలుగా ప్రజల నమ్మకాన్ని చూరగొని విజయవంతంగా కొనసాగుతుండటం ఎంతో గర్వకారణమని అన్నారు. బ్యాంక్ అభివృద్ధిలో సభ్యులు, ఖాతాదారులు అందిస్తున్న సహకారం మరువలేనిదని తెలిపారు. ఖాతాదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు సభ్యుల సంక్షేమం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు విస్తరించడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతపురం అర్బన్ బ్యాంక్ ప్రజల ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, భవిష్యత్తులో కూడా మరింత ప్రగతి సాధించే దిశగా పాలకవర్గం, సిబ్బంది సమిష్టిగా పనిచేస్తారని చైర్మన్ గారు తెలిపారు. ఈ మహాజనసభలో బ్యాంక్ వైస్ చైర్మన్లు చింతల భాస్కర్ గారు, జంగంశెట్టి రామాంజినేయులు గారు డైరెక్టర్లు సుబ్రమణ్యం, కృష్ణ కుమార్, బావిగడ్డ రమణయ్య, గోల్డ్ భాష, మాగిశెట్టి చంద్ర శేఖర్, వెంకటాద్రి, రోల్ల భాస్కర్, అనీల్ నాయుడు, పుళ్ళప్ప, గిరీష్, బి.ఓ.ఎం మెంబర్లు విజయ్ భాస్కర్, సునీల్ రాయల్, సందర్భ బ్యాంక్ సీఈఓ నవీన్, మేనేజర్లు ఖాజా, మేఘన, రాధ, హేమా, రాము, సతీష్, చంద్రశేఖర్ బ్యాంక్ సిబ్బంది మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంక్ వార్షిక నివేదిక, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూతన్న.

**.....అభినందనలు తెలియజేసిన ఉద్యోగులు,**



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** మండల పరిధిలోని గుండుమల గ్రామానికి చెందిన కె భూతన్న మాదిగ గత 30 సంవత్సరాలుగా జాతి కోసం అలుపెరుగని పోరాటం చేసి తన జీవితాన్ని జాతికే అంకితం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆదేశాలను పాటిస్తూ స్థానిక తొలి తరం మాదిగ ఉద్యోగ నాయకులైన వి.ఎన్. మాలింగప్ప (15 తాలూకా అధ్యక్షులు), డి.ఎన్. రంగయ్య, ఆదినారాయణ, డాక్టర్ రంగస్వామి, డాక్టర్ శివన్న,జి. రామకృష్ణ మొదలగు సహకారంతో ముందుకు నడిచారు. తాలూకాలో జాతి కోసం ఉద్యమాలనే ఊపిరిగా పోరాటాల ను చేస్తూ మాదిగ ఉద్యోగస్తుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్ )ను స్థాపించి ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం, మాదిగ ఉద్యోగస్తుల సంక్షేమం కోసం , మాదిగ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉచిత కోచింగ్ కోసం రాజీలేనిపోరాటం చేస్తూ ఎక్కడ రాజీ పడకుండా జాతి కోసం జాతీ అభ్యున్నతి కోసం అంచలంచలుగా ఎదుగుతూ నేడు ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా మడకశిర తాలూకా మాదిగ ఉద్యోగులు ఎం.ఎఫ్ జిల్లా కార్యదర్శి వి.ఎన్. మాలింగప్ప, రామకృష్ణ, రంగయ్య,వి. హనుమంతరాయ్, నరసింహమూర్తి, గోవిందప్ప, రామాంజనేయులు, నిజ లింగప్ప, సురేష్, రవికుమార్, కదురన్న, ఈశ్వర్, నవీన్, యంజేరప్ప, రంగనాథ్, ఉగ్ర నరసింహ, నగేష్ హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు ముందు మరెన్నో ఇలాంటి ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫిబ్రవరి వరకూ ఎల్‌నినో ఎఫెక్ట్..

## పొంచి ఉన్న పెను ముప్పు

భూమి మరోసారి పెను విపత్తు అంచున నిలిచింది. రాబోయే నెలల్లో 'ఎల్ నినో' అత్యంత శక్తివంతంగా మారనుందని, ఇది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగడం దాదాపు ఖాయమని ఐక్యరాజ్యసమితి హెచ్చరికలు జారీ చేసింది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయని, దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర మార్పులు తప్పవని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది చివరి నాటికి ఎల్ నినో తన గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. అయితే దీని తీవ్ర ప్రభావాలు, పరిణామాలు మాత్రం 2027 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ పరిణామం వల్ల ప్రపంచవ్యాప్తంగా వర్షపాత సరళి పూర్తిగా మారిపోనుంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వరదలు, మరోవైపు తీవ్రమైన కరువు కాటకాలు, అసాధారణ వేడిగాలులు ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

సీమ వార్త సాయంకాలం
ఆదివారం
6 సెప్టెంబర్ 2026

# బీజేపీ జాతీయ విభాగాల సమన్వయకర్త విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర బీజేపీ నాయకులు





**మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్**

**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంకాలం** బీజేపీ జాతీయ పార్టీ విభాగాల సమన్వయకర్త విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వచ్చిన సందర్భంగా మడకశిర నియోజకవర్గ మునుండి 15 వాహనంలో బయలుదేరి అంబెడ్కర్ సర్కిల్ లో పటాసుల పేల్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసిమడకశిర నుండి బయలుదేరి కోడికొండ చెక్పోస్ట్ దగ్గర రాష్ట్ర బీజేపీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు రాజకీయ, పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎన్ ఆర్ హనుమంతప్ప, అసెంబ్లీ మాజీ కన్వీనర్ హనుమంతప్ప, వీరప్ప, అమరాపురం మండల అధ్యక్షులు మంజునాథ్ ,రోళ్ల అధ్యక్షులు బద్రి, నాయక్ అగలి అధ్యక్షులు విక్టోరియా రాణి, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనంద్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప, హనుమంతు, నరాయనప్ప, నరసింహా. రాజప్ప శివారాంరెడ్డి బానుడస్ లక్ష్మీనారాయణ నారాయణప్ప రవీంద్ర హనుమంత రాజు దొడ్డ రంగయ్య గౌడ్, నాగరాజు హేమావతి రాజు హనుమంతు లక్ష్మి తిమ్మప్ప వెంకటేశు తిప్పేస్వామి , అంజి గురు ప్రసాద్ రాము మా లింగప్ప కాంతప్ప చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మమ్మ హనుమక్క తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందమూరి మోక్షజ్ఞ, కోట్ల రంగే గౌడ జన్మదిన వేడుకలు

**......నిర్వహించిన కూటమి నాయకులు**



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** నియోజకవర్గం లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ, క్లస్టర్ 07 కన్వీనర్ కోట్ల రంగే గౌడ జన్మదిన వేడుకలను నందమూరి బాలయ్య అభిమానులు కూటమి నాయకులు మండల గ్రామ పంచాయతీ స్థాయి లోని నాయకులు ఆదివారం కేక్ కట్ చేసి పూల మాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ కన్వీనర్ లు సింగిల్ విండో డైరెక్టర్ లు గ్రామ పార్టీ అధ్యక్షులు యూనిట్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్ లు డీలర్ లు మాజీ డీలర్లు వివిధ హోదాల లో కొనసాగుతున్న నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## బుగ్గయ్య చౌదరి ఆధ్వర్యంలో... రాయల్ మురళి జన్మదిన వేడుకలు.



**అనంతపురం సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** సీనియర్ నాయకులు మాజి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి పుట్టినరోజు సందర్భంగా మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ మాజీ యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ స్వామి యాదవ్ మాజీ కో అప్షన్ సభ్యులు మున్వర్ స్టూడియో రాజు చెర్లోపల్లి రామకృష్ణ ఎన్.బి.కె నారాయణ స్వామి తదితరులు పాల్గొని నిండునూరేళ్ళు సుఖసంతోషాలతో వుంటూ ఉన్నతమైన పదవులు రాబోయే కాలం లో రావాలి అని అన్నారు

## మాజీమంత్రి రామచంద్రారెడ్డికి... గోరంట్ల తెలుగు తమ్ముళ్ల ఘన నివాళులు.

**టిడిపి పార్టీ కార్యాలయంలో... రామచంద్రారెడ్డి జయంతి వేడుకలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** మాజీ మంత్రి కీర్తిశేషులు రామచంద్ర రెడ్డి జయంతి సందర్భంగా తెలుగు గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ పొగాకు సోమశేఖర్ సిక్స్ మెన్ కమిటీ సభ్యులు జయరాం, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్ క్లస్టర్ ఇంచార్జిలు జి నరేష్ యాదవ్ రోహిత్ యూనిట్ ఇన్చార్జిలో బూదిలి లక్ష్మీపతి మురళీమోహన్ సుభాన్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ ఐటీడీపీ రఘు తెలుగు అధ్యక్షులు అచ్యుత్ చౌదరి పోస్ట్ నవీన్ శ్రీశైలం శ్రీనివాసులు కాంట్రాక్టర్ లక్ష్మి నరసప్ప టిఎస్ యు ప్రతాప్ నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తాడిపత్రిలో మార్మోగిన ఉద్యమ పిలుపు!

**నోట్ల రాజకీయం నశించాలి - నీతి రాజకీయం వర్ధిల్లాలి**

**డబ్బులు తీసుకొని ఓటేస్తే - దోపిడీకి లైసెన్స్ ఇచ్చినట్టే - వి.ఆర్. రామిరెడ్డి ఫైర్**



**తాడిపత్రి, సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం:** ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కేస్తున్న 'ఓటుకు నోటు' అనే విష సంస్కృతిపై వి.ఆర్. సేవా ట్రస్ట్ అధినేత వి.ఆర్. రామిరెడ్డి మండి పాడారు. "ఇది ఒక సాధారణ అవినీతి కాదు, ఇది ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు తెచ్చే అత్యంత భయంకరమైన వైరస్, అంటువ్యాధి లాగా సమాజాన్ని పట్టి పీడిస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటరు దేవుళ్లారా మేల్కొనండి! మీ ఓటును అమ్ముకోవడం అంటే మీ బంగారు భవిష్యత్తును మీరే అమ్ముకోవడమే. ప్రజా ధనాన్ని దోచుకొని, ఆ డబ్బుతోనే మీ ఓటును కొని, మళ్లీ మిమ్మల్నే దోచుకునే అవినీతి సామ్రాట్లు, క్రిమినల్స్, రౌడీలు చట్టసభల్లోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మేధావులు, కవులు, కళాకారులు, సేవా సంఘాలు ఇక మౌనం వీడాలని, ఓటర్లలో మేధోమథనం రగిలించి, నీతి, నిజాయితీ, సేవా తత్పరత గల ఉత్తములను గెలిపించుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా డబ్బు మదంతో అవి తుంగలో తొక్కుతున్నాయని, ఇక ప్రతి పౌరుడే సైనికుడై కదలాలని... "రండి... కదలిరండి... ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం!" అంటూ వి.ఆర్. రామిరెడ్డి ఉద్వేగభరిత పిలుపునిచ్చారు.

## పెన్షనర్లకు తిరిగి 3% వరం చంద్రబాబు మానవీయ నిర్ణయం

**ఉద్యోగుల గుండెల్లో సాగరన్న - ఫలితాలే నిదర్శనం**

**రోడ్డెక్కకుండానే పరిష్కారం - సాగరన్న చర్చల ఫలితం**





**తాడిపత్రి సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం:** ఉద్యోగులు రోడ్డెక్కకుండానే, ఆందోళనలు చేయకుండానే, పైసా ఖర్చు లేకుండానే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన కీలక ఆర్థిక సమస్యలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉద్యోగ లోకం హర్షం వ్యక్తం చేస్తోందని ఏపీ జేఏసీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ భవనారి వెంకటేష్ బాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో 12వ పీఆర్సీ నియామకం, రెండు డీఏల చెల్లింపు, పెండింగ్ డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, పోలీసులకు అదనపు సరెండర్ లీవ్, వయోపరిమితి ఆధారిత అదనపు పెన్షన్ పునరుద్ధరణ, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ యస్ ) తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు రావడం ఎంతో ఊరటనిచ్చిందన్నారు. పెన్షనర్లకు తిరిగి దక్కిన 3% ప్రయోజనం గత ప్రభుత్వంలో కోల్పోయిన 3% అదనపు పెన్షన్ ను తిరిగి పునరుద్ధరించడం హర్షణీయమని, 70 ఏళ్లు దాటిన వారికి 10%, 75 ఏళ్లు దాటిన వారికి 15% ఇవ్వడం వృద్ధాప్యంలో ప్రభుత్వం ఇచ్చిన మానవీయ భరోసా అన్నారు. ఈ ఫలితాల వెనుక ఏపీ జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ (సాగరన్న) నేర్పు, ఓర్పు, నిరంతర సంప్రదింపులు ఉన్నాయని, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, ఆర్థిక మంత్రితో నిరంతరం చర్చించి చిరుద్యోగి నుంచి పెన్షనర్ వరకు అందరికీ ప్రయోజనం కలిగేలా ఫలితాలు సాధించారని కొనియాడారు. "మనకు కనిపించింది ఒక్క సమావేశమే, కానీ వెనుక సాగరన్న చేసిన కృషి ఎంతో ఉంది. దాదాపు 20 ఏళ్లుగా ఆయనతో అనుబంధం ఉంది, సాగరన్న ఒక పెద్ద బాలశిక్ష లాంటి పుస్తకం. నాయకత్వం, ఓర్పు, హుందాతనం ఆయనను చూసి నేర్చుకోవచ్చు. సాగరన్న చెప్పారంటే చేస్తారంతే" అని పేర్కొన్నారు. ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేయస్ యస్ ప్రసాద్, యన్ జిజిఓ ప్రధాన కార్యదర్శి డి .వి . రమణ గారలు సాగరన్నకు అండగా నిలిచారన్నారు. సానుకూల నిర్ణయాలు తీసుకున్న సీఎం చంద్రబాబు కి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. "ఆవేశం కంటే ఆలోచన... ఘర్షణ కంటే చర్చ... ఇదే సాగరన్న నాయకత్వ ప్రత్యేకత"అని ఏపీ జేఏసీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ భవనారి వెంకటేష్ బాబు అన్నారు.

## రాయల్ మురళి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన... సైపుల్లా అనుచర బృందం.





**అనంతపురం సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంత్రం.** మాజీ రాజ్యసభ సభ్యులు కె.ఎం సైపుల్లా ముఖ్య అనుచరుడు,మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి జన్మదిన వేడుకలు సైపుల్లా నివాసంలోఘనంగా జరిగాయి.ఈ వేడుకలో అనంతపురం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ హర్షద్ మరియు కే యం అరాఫత్ సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం మురళి సైపుల్లా ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఆనందోత్సాహాలతో జరిగింది.

## క్లస్టర్ 08 కో కన్వీనర్ వెంకటాద్రి తనయుడి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి నాయకులు



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని చందకచర్ల పంచాయితీ మరువపల్లి గ్రామం లోని మడకశిర క్లస్టర్ 08 కో కన్వీనర్ వెంకటాద్రి తనయుడు నవీన్ కుమార్ వెడ్స్ రేవతి ల వివాహ కార్యక్రమం పట్టణం లోని చంద్రమౌళేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం రంగ రంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులు గా టీడీపీ నాయకులు చందక చర్ల క్రిష్టప్ప, మడకశిర క్లస్టర్ 08 కన్వీనర్ మురళి బాబు, యూనిట్ ఇంచార్జ్ రంగనాథ్, బూత్ కో కన్వీనర్ గంగాధర్, (ఎన్టీఆర్)తదితరులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

## వైసీపి నుంచి టిడిపి లో చేరిక



**మడకశిర సెప్టెంబర్ 6 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం జి జి హట్టి గ్రామానికి చెందిన కెందన్న, బడయ్య, సన్న కెందన్న, నటరాజ్, సన్నీరమ్మ, పుట్టీరమ్మ, కరియమ్మ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో ఆదివారం చేరినారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జి.కె.ఈరన్న సింగల్ విండో అధ్యక్షుడు యన్.దాసరెడ్డి , భరత్ మంజు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ వేదికపై తాడిపత్రి యువకుడి విజయకేతనం - ముంబైలో గోల్డ్ మెడల్

దేశం నలుమూలల నుండి వచ్చిన బాడీబిల్డర్లను అధిగమించి ప్రథమ స్థానం





**తాడిపత్రి, సెప్టెంబర్ 6 - సీమ వార్త సాయంత్రం:** ముంబైలో జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన (డబ్ల్యూయన్ బియఫ్) ఇండియా నేచరల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో తాడిపత్రికి చెందిన యువకుడు, పవర్ హౌస్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకుడు సాయి ప్రకాష్ రెడ్డి విజయకేతనం ఎగురవేశాడు. దేశం నలుమూలల నుండి వచ్చిన బాడీబిల్డర్లు పోటీపడగా, సాయి ప్రకాష్ రెడ్డి తన కండలు తిరిగిన దేహంతో, అద్భుతమైన ఫిట్ నెస్ తో న్యాయనిర్ణేతలను ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకున్నాడు. ఒకవైపు ఎంతో మంది యువకులకు ఫిట్ నెస్ లో శిక్షణ ఇస్తూ కోచ్ గా ఉంటూనే, మరోవైపు తాను కఠోర సాధన చేసి ఎలాంటి స్టెరాయిడ్స్ లేకుండా సహజసిద్ధమైన పద్ధతిలో ఈ విజయాన్ని సాధించడం విశేషం. కోచ్ గానే కాకుండా అథ్లెట్ గా కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటి తాడిపత్రి ఖ్యాతిని ఇనుమడింప చేశాడు. ఈ సందర్భంగా అతనికి పలువురు ప్రముఖులు, ఫిట్ నెస్ ప్రియులు, యువకులు అభినందనలు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881